సర్వమాన్యశతకము

13404

792

శ్రీ

సర్వమాన్యశతకము.

ఆదిపూడి సోమనాథరాయప్రణీతము.

మూడవకూర్పు.

పిఠాపురమునందలి
శ్రీవిద్వజ్జనమనోరంజని
ముద్రాశాలన్ముద్రితము.
1910.

శ్రీ

సర్వమాన్యశతకము.

ఆదిపూఁడి సోమనాథరాయప్రణీతము.

మూడవకూర్పు.

పిఠాపురమునందలి
శ్రీ విద్వజ్జనమనోరంజనీ
ముద్రాశాలన్ముద్రితము.
1910.

శ్రీ

సర్వమాన్యశతకము.

సీ. శ్రీకరుణాసుధా ♦ సింధువై లోకైక
బంధువై పొల్చునీ ♦ బాంధవమును
నిఖిలభూతగణైక ♦ నేతవై విబుధసం
త్రాతవై యలరునీ ♦ ప్రాభవమును
రమణీయభువనని ♦ ర్మాయివై సంతోష
దాయివై తనరునీ ♦ సోయగమును
ధార్మికోత్సాహసం ♦ ధాతవై ఋషులకు
నూఁతవై యొప్పునీ ♦ యొప్పిదమును
గీ. దలఁచి దర్శించువేడ్కఁ జి ♦ త్తమునఁ బాదల
శతకమును గానుకఁగాఁగొని ♦ సంభ్రమమునఁ
గొల్వవచ్చితిఁ జూపు నీ ♦ చెల్వుతండ్రి!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య!

సీ. వీనులవిందుగా ♦ వించుగానమునందు
దృష్టిపర్వ మొనర్చు ♦ సృష్టియందు
రసనోత్సవము సేయు♦నసమానరుచియందు
హిత మగుమందమా ♦ రుతమునందు
నాసికానందను ♦ వాసనావళియందు
మహిమచే నొప్పున ♦ స్న్నమునందు
వివిధసాంసారిక ♦ విషయసౌఖ్యములందు
విద్యావినోదాది ♦ విధులయందు

గీ. నిన్ను నవ్యయు నిఖిలాత్ము ♦ నిర్వికారుఁ
బ్రేమసాగరు యోగీంద్ర ♦ హృద్విహారుఁ
జూచి సంతోషభరమునఁ ♦ జొక్కుచుండు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 1

సీ. నిగనిగమని మించు ♦ నీరజారిని గాని
ధగధగ వెలిఁగెడు ♦ తరణిఁ గాని
మ్రాఁకులఁ గదలించు ♦ మారుతమ్మునుగాని
యడవులఁ గాల్చెడు ♦ నగ్నిఁ గాని
ఘోరగాఁ గురిసెడు ♦ ధారాధరముఁ గాని
యలలచే నుప్పొంగు ♦ జలధిఁ గాని
జలజలఁ బ్రవహించు ♦ సెలయేఱులనుగాని
తిరముగాఁ బొల్చెడు ♦ గిరులఁ గాని

గీ. చూచినపు డెల్ల వానిలోఁ ♦ జూచుచున్న
మనములోఁ జూచి యానంద ♦ మగ్నుఁ డగుచు
నెలయుభాగ్యంబు నాకు ల ♦ భించు టెపుడు?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 2

సీ. లోకజాలము నెల్ల • వీఁకమైఁ దాల్చుచుఁ
బ్రబలమై మించునీ • బలమె బలము
అఖిలాండముల నెల్ల • నద్భుతంబుగఁ జేయు
నేర్పరి వైనసీ • నేర్పె నేర్పు
పరమాణు వాదిగా • బ్రహ్మాండముల నెల్ల
నిండియుండెడునీదు • నింపె నింపు
కోటిసూర్యులు నైన • సాటిసేయఁగ లేని
దేదీప్య మానీదు • తేజె తేజు

గీ. పారమే లేని నీదయా • వార్ధి వార్ధి
పాపదావాగ్నిలోఁ బడి • భస్మమైన
మమ్ముఁ బునరుద్ధరించునీ • మహిమ మహిమ
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య! 3

సీ. ఊషరక్షేత్రమై ♦ యూరక చెడుచుండు
మనమును నందన ♦ వనముఁ జేసి
కఠినకార్యములకుఁ ♦ గడఁగుచుఁ జెడునట్టి
కరముల వరదయా ♦ కరముఁ జేసి
పరుషవాక్యములచేఁ ♦ బలితపాపాంకురంబు
ధన్యవాక్సుధలచే ♦ బాగుఁ జేసి
బుద్ధిని భవదీయ ♦ శుద్ధవిజ్ఞానతే
జంబుచే భాసమా ♦ నంబుఁ జేసి

గీ. యఖిలమును నీదుసేవకై ♦ యప్పగించు
విమలమైనట్టిభక్తిని ♦ నమరఁ జేసి
నెమ్మిరక్షించుభారమ్ము ♦ నీదిసుమ్ము
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 4

సీ. దృష్టి సారించి నీ • సృష్టివైచిత్ర్యమ్ము
గాంచిమెచ్చనియట్టి • కనుల వేల?
విశ్వమంతటనుండి • వీ తెంచు వేదముల్
విని సంతసింపని • వీను లేల?
నిర్మల మైనట్టి • నీగుణరాజిని
వర్ణించి పాడని • వక్త్రమేల?
దీనులయాపదల్ • దీర్ప వెచ్చింపని
విరివిగాఁ గూర్చిన • సిరుల వేల?

గీ. పరమసౌజన్యనిధివైన • పరమపురుష!
నీ వొసంగిన వన్నియు • నీదునాజ్ఞ
జరపఁగానీనియానీచు • జన్మమేల?
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య! 5

సీ. లోకజాలము లెల్ల ♦ నీకుక్షిలోపల
నొకమూల నవలీల ♦ నొదిగియుండు
నణు వణువందున ♦ నత్యద్భుతంబుగా
నీకనుల్ నీచెవుల్ ♦ నిండియుండు
నిఖిలాండములయందు ♦ నిండిననీరూప
మొలమి భక్తునిమది ♦ నిమిడియుండు
నంతట నీవ్యాప్తి ♦ యలరుచునుండియు
నజ్ఞానికనులకు ♦ నందకుండుఁ

గీ. జిత్రచారిత్రుఁడవు నీవు ♦ చిత్ప్రభూత !
రూపరసగంధనిర్ముక్త ! ♦ రూపరహిత !
మాతలకు నెల్ల నీవె పరి ♦ ఖ్యాతమాత
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 16

సీ. తులలేనిసిరులచేఁ ♦ దులఁదూఁగువాఁడైన
సంత్యాన నిర్ధనుం ♦ డగుచుఁ బోవు
రాజులలో నెల్ల ♦ రాజాధిరాజైనఁ
దుదకు రాష్ట్రము లెల్ల ♦ వదలి పోవు
బలవంతులకు నెల్ల ♦ బలవంతుఁడైనను
గడకు నాబలముఁ గో ♦ ల్పడుచుఁ బోవు
రూపవంతుల కెల్ల ♦ రూపవంతుం డైనఁ
జివరకు రూపఱి ♦ చిన్నవోవు

గీ. నిన్నియును గల్గఁ గొనకున ♦ వెల్లఁబోవు
నీదుభక్తియె నిరతంబు ♦ నిలిచిపోవు
దాని నార్జింప సుఖములు ♦ దఱుఁగఁబోవు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 7

సీ. అసహాయశూరున ♦ కవ్యాజకరుణయే
యందమై యొప్పి యా ♦ నందమిచ్చుఁ
బండితోత్తమునకు ♦ భవ్యమావినయమే
గౌరవంబును గూర్చి ♦ కలిమిఁ దెచ్చు
విజ్ఞానజలధికి ♦ విమలవివేకమే
సద్భూషణం బయి ♦ శాంతిఁ గూర్చు
ధనవంతునకు మహా ♦ దానవైదగ్ధ్యమే
క్షోణిఁ బెంపఁబోనిస ♦ కీర్తినించు

గీ. నిశ్చలం బైననీభక్తి ♦ నిజముగాను
గలిగెనే నందఱికి సలం ♦ కార మగుచుఁ
బొల్చు సంతోషవార్ధిలో ♦ మునిచి తేల్చు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 8

సీ. మనమున సద్గుణ ♦ గణములు మొలకెత్త
నది వసంతం బని ♦ హర్ష మొందుఁ
బాపజాలమ్ములు ♦ పరితాపముల నింక
నది గ్రీష్మఋతు వని ♦ యభినుతించు
స్వాంతంబు కరుణాప్ర♦వాహంబుతో నింప
నది వానకాఅని ♦ యలరుచుండు
భావాన నీకీర్తి ♦ పర్వి వెన్నెలఁ గాయ
శరదాగమం బని ♦ సంతసించు

గీ. సఘమువణకునుగొలుప హి♦మాప్తి యంచు
దోషములు రాల శిశిరము ♦ దోఁచె నంచు
నుబ్బుచుండును నీభక్తుఁ ♦ డబ్బురముగ
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 9

సీ. భీష్మపరితాపుఁ డౌ ♦ గ్రీష్మభానుం డైన
మిడుఁగుఱు నీపేర్మి ♦ కడఁకముందుఁ
బదియాఱుకళలచేఁ ♦ బొదలుచంద్రుం డైన
నద్దంపుముక్క నీ ♦ యశముముందుఁ
బ్రావృడాగమమందుఁ ♦ బ్రవహించునదు లెల్లఁ
దుంపరల్ నీదయా ♦ ధునికిముందు
నేము వసించెడు ♦ నీలోక మంతయు
నలుసుగా ! నీలోక ♦ ములకు ముందు

గీ. అహహా ! నీమహిమల నెల్ల ♦ నభినుతింప
నధములకుమాకుఁదరమౌనె ♦ యఖిలయోగి
మండలికిఁగూడ నలవి గా ♦ కుండునపుడు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 10

సీ. క్షమ యనుకవచంబుఁ ♦ జక్కఁగా ధరియించి
శ్రద్ధాకిరీటంబు ♦ సంఘటించి
భక్తియఖడ్గాలును ♦ బదిలంబుగాఁ బట్టి
సత్య మఖశస్త్రంబు ♦ సరగఁ దాల్చి
దయ యనుదూతను ♦ దగుసంధికై పంచి
వేగువానిగఁ దన ♦ విద్యనునిచి
లోశత్రు లార్వుర ♦ లోపల బంధించి
యజ్ఞానముఖ దెగ ♦ టార్పనెంచి

గీ. రాజరా జగునీయాజ్ఞ ♦ రక్షిఁ గాంచి
ధర్మరంగంబునందు యు ♦ ద్ధంబు సేయ
సిద్ధమై పోల్చునీభక్తుఁ ♦ జెనకఁ దరమె?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 11

సీ. ధారాళ మాదయా ♦ సారమ్ము లేనట్టి
హృదయమ్ము మకరంద ♦ హీనసుమము
విద్యావిహీనుని ♦ విఫల మౌ జన్మమ్ము
వెలుతురు లేనట్టి ♦ వీడుసుమ్ము
సుగుణసంపద లేని ♦ సుదతిచక్కఁదనమ్ము
తంతులు లేనిసి ♦ తారు వినుము
నీతి లేనట్టిదు ♦ ర్జాతికవిత్వమ్ము
మానమ్ము లేనియా ♦ సానిసొమ్ము

గీ. పరమపావన మైనట్టి ♦ భక్తి లేని
వాఁడు తల లేనిమొండెమ్ము ♦ వానికంటె
నధముఁడెవ్వాఁడు? కరుణాసు♦ధాబ్ధిచెవుడు!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 12

సీ. పురుషరత్నముఁ గాంచి ♦ పొంగును వంశమ్ము
ప్రజలసేమముఁ గని ♦ ప్రభువు పొంగుఁ
దఱిఁ దగువర్షంబుఁ ♦ గురియఁగాఁ పుప్పొంగు
బెన్నిధిఁ గాంచినఁ ♦ బేద పొంగుఁ
బతి యాదరించిన ♦ సతి కడు నుప్పొంగు
దానపాత్రుని కిచ్చి ♦ దాత పొంగుఁ
దనయుఁడు ఘనుఁడైనఁ ♦ దండ్రి తా నుప్పొంగు
జయ మంది శూరుఁడు ♦ చాలఁ బొంగు

గీ. నిఖిలభూతగణంబుల ♦ నిండియుండు
నిన్నుఁ జూచినయపు డెల్ల ♦ నీదుభక్తుఁ
డెంతయును బొంగుఁ జెప్పఁగా ♦ నంతపొడవు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 13

సీ. పరమేశ ! నీభక్తి ♦ వరవిమానం బెక్కి
చూడ్కికి విందుగాఁ ♦ జూచునపుడు
జలధు లన్నియు నొక్క ♦ జలజాకరముగాఁగ
భూమి యంతయుఁ దమ్మి ♦ పూవుగాఁగ
వివిధదేశము లందు ♦ వెలయు రేకులుగాఁగ
వనపఙ్క్తి కేసర ♦ పాళి గాఁగఁ
బ్రవహించునదులు మ ♦ రందధారలుగాఁగ
శైలజాలము షట్ప ♦ దాళిగాఁగఁ

గీ. దోఁచనానందమున నేమి ♦ తోఁపకుండ
మఱచిపోవును దన్నుఁ దా ♦ నురుసమాధి
యుక్తుఁడై భవదీయస ♦ ద్భక్తవరుఁడు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 14

సీ. పాలిస్థలిని బాప ♦ పరు లగు 'యూదుల'
నుద్ధరింపఁగఁ బ్రాణ ♦ మొసఁగె నొకఁడు
మొజకు లౌ 'అరబియా' ♦ తురకలసవరింపఁ
బడరానికడగండ్లఁ ♦ బడియె నొకఁడు
హిందూమహాజాతి ♦ కందుకుందుల డింప
విసము ప్రేముడితోడ ♦ మెసవె నొకఁడు
భరతఖండమునందుఁ ♦ బ్రబలినక్రౌర్యంబు
బాప సర్వస్వంబు ♦ వాసె నొకఁడు

గీ. సతులసహగమనంబు ల ♦ సహ్య మనుచు
నుడుపఁ బరదేశమున కేగి ♦ మడిసె నొకఁడు
భక్తులన నిట్టివార లో ♦ పరమపురుష!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 15

సీ.హృదయాంబుజాతంబు \ బొదలింపఁగాన్పించి
ప్రభల నీనెడుచిత్రి ♦ భానుఁ డీవు
మానసమానస ♦ మండనంబుగఁ దేలి
యాడుచుండెడురాజ ♦ హంస మీవు
చిత్తసింహాసనం ♦ బుత్తమోత్తమముగా
వింప నారోహించు ♦ విభుఁడ వీవు
స్వాంతతాపమ్ములు ♦ సాంతమ్ము శాంతింపఁ
గరుణ వే వర్షించు ♦ ఘనుఁడ వీవు

గీ. నామనోరథరథమును ♦ నడపునట్టి
సారథివి నీవు సర్వసం ♦ సారమునకు
సారమే కాక భక్తాను ♦ సారి వీవు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 16

సీ. త్రిభువనసౌందర్య ♦ విభవంబులో నెల్ల
శృంగారరసమె యు ♦ ప్పొంగుచుండు
ఋతుపరంపరలయా ♦ యితమందు వీక్షింప
వీర మచ్చట వెల్లి ♦ విరియుచుండు
సకలజీవావన ♦ సత్కార్యసరణిలో
పలఁ గరుణారసం ♦ బొలుకుచుండు
స్థూలమహాస్థూల ♦ సూక్ష్మాతిసూక్ష్మంబు
లందు నద్భుతమె తో ♦ ల్కాడుచుండు

గీ. సర్వరసములు నంతటఁ ♦ బర్వియుండుఁ
జూచుటకు బుద్ధిలోపల ♦ సూక్ష్మదృష్టి
కలుగవలెఁ గాని నీకటా ♦ క్షంబుచేత
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 17

సీ. దివి వెల్గునక్షత్ర • దీపమాలికలచే
నీరాజనోత్సవమును • నిశలు సల్పుఁ
బూర్వాద్రిపై నెక్కి • బోరునఁ జాటు నీ
చండశాసనము సూ • ర్యుండు దినము
నీయశోమృతమును • నించి చందురులోన
నిలువక కాలమ్ము • కొలుచుచుండు
నిర్నిద్రమై భూత • నిచయంబు నిరతంబుఁ
బ్రకటించుచుండు నీ • ప్రాభవంబు

గీ. విశ్వ మంతయు నీసేవ • విరతి లేక
యిట్లు సలుపుచు నుండియు • నెఱుఁగకుండుఁ
దెలిసినిమభక్తుఁడొక్కఁడే • కొలుచుచుండు
సకలకల్యాణగుణాఢ్య ! • సర్వమాన్య ! 18

సీ. బీద యావడ్రింగి ♦ బిడ్డనినామంబు
చక్రవర్తులకు సం ♦ స్తవ్య మయ్యె
నోకమూల నొదిగిన ♦ యొకకొన్ని దీవులు
రవి యస్తమింపని ♦ రాజ్య మయ్యె
మొనమొన్నవఱకుఁ దూ ♦ ష్పనఁ బేరు లేనిది
హెచ్చి పేర్చినదాని ♦ మచ్చ మాపెఁ
బాశ్చాత్యరోగియుఁ ♦ బ్రబలరాష్ట్రంబును
నెదిరించునట్టిదై ♦ యేపుఁ జూపె

గీ. నీదయాపూర మెద్దాని ♦ మీఁదఁ బాఱుఁ
జిన్నదయ్యును నది చాలఁ జెన్నుమీఱు
నెన్న నాకీర్తి యంతయు ♦ నిన్నె చేరు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 19

సీ. నిరుపమసౌందర్య ♦ నిలయ మీభువనంబు
భవదీయవరసభా ♦ భవన మయ్య!
ఇందు వెలుంగుసూ♦ర్యేందులు మహనీయ
భాసమానములు దీ ♦ పంబు లయ్య!
పవమానుఁ డెప్పుడు ♦ పట్టినవీవనల్
విడువక నీచెంత ♦ భృత్యుఁ డయ్య!
కోకిలాముఖపక్షి ♦ కూజితమ్ములు సుధా
మాధురీగానవి ♦ నోద మయ్య!

గీ. వందిమాగధపాఠక ♦ వాంశికాదు
లరయ నీభక్తు లనుట స ♦ త్యార్థ మయ్య!
ప్రభువు నీవయ్య! మేము నీ♦ప్రజలమయ్య!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 20

సీ. రాళ్లలోపల గొప్ప • రత్నమ్ములను బెట్టి
ముళ్లలోను గులాబి • పువ్వుఁ బెట్టి
యుగ్రాటవులలోన • నోషధులను బెట్టి
కంధిలోపల మౌక్తి • కంబుఁ బెట్టి
బలుచిక్కుకప్పలో • పలఁ గొబ్బెరను బెట్టి
కష్టమ్ములోన సు • ఖమ్ముఁ బెట్టి
యురుమరుభూమిలో • నుదకస్థలిని బెట్టి
విషములో నమృతమ్ము • వింతఁ బెట్టి

గీ. కొనకుఁ బరమాణువులవట్టి • కుప్పయైన
యాశరీరంబులోపల • నెలమి నిన్ను
వీక్షణముచేయు సచ్ఛక్తిఁ • బెట్టినావు
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య! 21.

సీ. ఓమలో యుధిష్ఠిర ♦ క్ష్మాపాలవరుఁ బోలి
సత్యంబునను హరి ♦ శ్చంద్రుఁ బోలి
పూన్కి సాధించుటెం ♦ దున భగీరథుఁ బోలి
ధృతిదానములలో ద ♦ ధీచుఁ బోలి
శౌర్యసాహసముల ♦ సవ్యసాచినిఁ బోలి
నీతి శ్రీరాముని ♦ రీతిఁ బోలి
దయలోపల సశోక ♦ ధరణీధవుని బోలి
బలవీర్యముల మరు ♦ ద్భవులఁ బోలి

గీ. జ్ఞానభక్తివిరక్తులే ♦ మానములుగఁ
గలిగి వర్ధిల్లి ధన్యులై ♦ వెలయుచుంద్రు
భక్తవితతులు తవకృపా ♦ భరితమతులు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 22

సీ. దోషసైన్యంబులఁ ♦ దూలిపో నేయు ‹ ఫి
రంగి' యా భక్తి తె ♦ అంగునుమ్ము
పాపనౌకావళి ♦ బ్రద్దలుగొట్టంగ
బలమైన ‹ టార్పిడో' ♦ భక్తిసుమ్ము
అఘరణపోతమ్ము ♦ నద్భుతంబుగ ముంపఁ
బ్రబల మాయంత్రిమ్ము ♦ భక్తిసుమ్ము
భవప్రపంచమ్ముల ♦ భస్మంబుఁ గావింపఁ
బాశుపతాస్త్రమ్ము ♦ భక్తిసుమ్ము

గీ. సకలసంసారసాగర ♦ సన్నిబద్ధ
జాలములనెల్లఁ దెగఁద్రుంపఁ♦జాలి మోక్ష
వప్రమును గూర్చుసేనాని ♦ భక్తిసుమ్ము
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 23

సీ. 'రామమోహను' నిస ♦ ద్రమణీయచరితలోఁ
బ్రభను గొల్పినది నీ ♦ భక్తి గాదె?
'శ్రీదయానందు' ని ♦ చిత్రచారిత్రకు
రక్తిఁ దెచ్చినది నీ ♦ భక్తి గాదె?
నిరుపమ 'చైతన్య' ♦ చరితామృతమునందు
స్వాద ముంచినది నీ ♦ భక్తిగాదె?
సుజ్ఞాని 'నానకు' ♦ శుద్ధజీవనమున
బలము నూఁదినది నీ ♦ భక్తి గాదె?

గీ. క్షితితలేశ్వరు లెల్లను ♦ శిరము వంచి
దండములు వెట్టునంతయు ♦ ద్దండశక్తి
యుక్తమై పొల్చు చున్నది ♦ భక్తిగాదె?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 24

సీ. లోకరక్షణకళా ♦ లోలుఁడై పొల్చునీ
కరుణకుఁ గరములు ♦ కరము మోడ్చి
త్రిభువనసామ్రాజ్య ♦ విభుఁడవై యొప్పునీ
సిరులకుఁ బలుమాఱు ♦ శిరము వంచి
సకలసృష్టిస్థితి ♦ సంహారకారియా
త్వన్మహాచ్ఛక్తికి ♦ దండము లిడి
ఋషిమునియోగీంద్ర ♦ హృదయస్థితుండవై
యలరెదునీకు జో ♦ హారొనర్చి

గీ. నిఖిలభువనైకదండమై ♦ నిల్చునీదు
మహిమ కెంతయు భక్తి న ♦ మస్కరించి
నన్ను నీభక్తునిగఁ జేయ ♦ విన్నవింతు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 25

సీ. భక్తరక్షణకళా ♦ భరణుండ వనుటకు
యోగ్యుఁడౌ 'ప్రహ్లాదుఁ' ♦ డొక్కసాక్షి
సత్యసంధులఁ గాచు ♦ స్వామి నీ వనుటకు
నుర్వి 'హరిశ్చంద్రుఁ' ♦ డొక్కసాక్షి
పరిశుద్ధహృదయుల ♦ పాఁపు నీ వనుటకుఁ
బెక్కులేలో 'ధ్రువుం' ♦ డొక్కసాక్షి
స్వామిభక్తులను సం ♦ భావింతు వనుటకు
న 'కేసరికుమారుఁ' ♦ డొక్కసాక్షి

గీ. సకలహృదయంబులను జూచు ♦ సర్వసాక్షి
వీవె యనుటకు యోగీంద్రు ♦ లెల్లసాక్షి
సాక్షులకు నీవు ప్రత్యక్ష ♦ మైనసాక్షి
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 26

సీ. అంతట నినుఁ జూచి ♦ యఖిలంబు నీ వని
సర్వస్వ మర్పించె ♦ 'శంకరుండు'
అన్నియు నీదని ♦ యభిమానమును మాని
మానక కొల్చె 'రా ♦ మానుజుండు'
నే నెంతవాఁడను ♦ నీవె నాప్రభు వని
యర్పించె మధ్వనా ♦ మాంకితుండు
వరభక్తు లౌటచే ♦ వారలనామమ్ము
లాచార్యపదవిని ♦ నలరుచుండు

గీ. నిన్ను నిర్మలభక్తిచేఁ ♦ గన్నవారి
కీర్తి సంపూర్ణచంద్రుని ♦ మూర్తి నవ్వి
వెలుఁగుచుండునుజగములు ♦ వెలుఁగుదాఁక
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 27

సీ. ఏకడఁ జూచిన ♦ నాకడనుండి నీ
కరుణాప్రవర్షంబె ♦ కురియుచుండు
నేవంకఁ జూచిన ♦ నావంకనుండి నీ
వేదనినాదంబె ♦ వెడలుచుండు
నేజాడఁ జూచిన ♦ నాజాడనుండి నీ
తేజోవిలాసంబె ♦ తెరలుచుండు
నేచాయఁ జూచిన ♦ నాచాయనుండి నీ
ఖ్యాతిసౌరభ్యమ్మె ♦ క్రమ్ముచుండు

గీ. నెచటఁ జూచిన నచ్చట ♦ నింపు నింపు
నీప్రభావంపునిగనిగల్ ♦ నిర్వికార!
దీనమందార! భక్తను ♦ ధీవిహార!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 28

సీ. దుఃఖముల్ కొండలై ♦ దొర్లి వచ్చునుగాక
చింతలు చిఱుతలై ♦ చీల్చుఁగాక
శోకముల్ వార్ధులై ♦ చుట్టి ముంచునుగాక
యర్చులై తాపమ్ము ♦ చేర్చుఁగాక
బాధలు పాములై ♦ పట్టి పీఁకునుగాక
యార్తి పెనురోగమై ♦ యడరుఁగాక
పిడుగులై యాపదల్ ♦ పేర్చి పైఁబడుఁగాక
మృత్యువు సింహమై ♦ మ్రింగుఁగాక

గీ. నిన్ను శరణంబుగా నెంచి ♦ నిష్కళంక
భక్తిచేఁ గొల్చి పొల్చెడు ♦ భక్తవరుని
హృదయ మింతయు బెదరక ♦ చెదరకుండు
సకలకల్యాణగుణఘన్య! ♦ సర్వమాన్య! 29

సీ. గర్భంబునను దాల్చి ♦ కని పెంచి కాపాడు
తల్లి నిచ్చెడునట్టి ♦ తల్లి వీవు
తల్లిని బిల్లలఁ ♦ దద్దయుఁ బోషించు
తండ్రి నొసంగెడు ♦ తండ్రి వీవు
తల్లులఁ బిల్లలఁ ♦ దండ్రుల రక్షించు
ప్రభువుఁ బ్రసాదించు ♦ ప్రభుఁడ వీవు
వీరలందఱిలోన ♦ వీడనియన్యోన్య
మును గూర్చునట్టియా ♦ ప్తుండ వీవు

గీ. అజ్ఞులను దక్షులుగఁ జేయు ♦ ప్రాజ్ఞుఁ డీవు
భక్తిచే మమ్ము బంధించు ♦ బంధు వీవు
వావివరుసలఁ జిక్కని ♦ వాఁడ వీవు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 30

సీ. జగముల వెలిఁగించు ♦ గగనభాస్వన్మణి
యురువు లేక నశించు ♦ నొక్కనాఁడు
వారివాహములకు ♦ నీరంబు లొనఁగెడు
నుదధు లన్నియు నింకు ♦ నొక్కనాఁడు
జీవనాధారమై ♦ చెల్లుసమీరమ్ము
లులివుఁ దక్కి యడంగు ♦ నొక్కనాఁడు
గ్రహములుతమయుప♦గ్రహములతోఁగూడ
నొప్పఱి శూన్య మౌ ♦ నొక్కనాఁడు

గీ. కాని భవదీయభక్తహృ ♦ త్కమలమందు
నందముగఁ బొంగిపారలునా ♦ నందమెందుఁ
గుందుడిందులఁ బొంద దా ♦ నందకంద!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 31

సీ. బాలవితంతుల ♦ పరితాపముల నార్ప
జనకుఁడై ‘యీశ్వర ♦ చంద్రుఁ’ డలరె
నతఁడే యితం డన ♦ నతికృపామతి యయి
‘వీరేశలింగము’ ♦ వినుతి కెక్కెఁ
బరిశుద్ధభక్తిచే ♦ భవ్యవాక్సుధలచేఁ
‘గేశవచంద్రసేన్’ ♦ గీర్తిఁ గాంచె
నతఁడే యితం డన ♦ నమలవర్తనముచే
‘రఘుపతి వేంకట ♦ రత్న’ మమరె

గీ. నహహా! ఈశ్వర కేశవు ♦ లంతవారు
వీరరత్నంబు లుండెడు ♦ విమలభూమి
భక్తులకు నాటపట్టయి ♦ ప్రబలకున్నె
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 32

సీ. శ్రమ కోర్చి సత్పరి ♦ శ్రమలచే యోగ్యమౌ
వాణిజ్యవృత్తికి ♦ వన్నెఁ దెచ్చి
కోట్లకొలందిగాఁ ♦ గూర్చి ధనమ్ముల
వరవణిక్ప్రభు వని ♦ వాసిఁ గాంచి
స్థిర మైనలాభంబు ♦ క్షితికిఁ గల్గించెదు
విద్యల నార్జించు ♦ నుద్యమమున
ధనరాసులను మహా ♦ ధారగాఁ గురిపించి
'తాత' దాతలకు వి ♦ ధాతయగుచు

గీ. సత్యయం బగుకీర్తిని ♦ నమరు జెల్ల
విమలమహాభక్తిహృదయానఁ ♦ గొమరుమిగిలి
యతిశయంబుగ వెలిగిన ♦ కతనఁ గాదె ?
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 33

సీ. కఱవులోపల భయం ♦ కర మైనతఱులలోఁ
జెఱలోనఁ బురిసి గ ♦ చ్చేరి నున్న
శాలలోఁ బుస్తక ♦ శాలలోపలఁ గళా
శాలలోన ననాథ ♦ శాలనున్న
సుతులలో బాంధవ ♦ ప్రతతిలోపలఁ దన
హితులలోఁ దక్కుసం ♦ గతుల నున్న
నరలలో సజ్జన ♦ వరులలో గురులలో
బరులలో నిజకార్య ♦ పరతనున్న

గీ. ఎచట నున్నను నీభక్తుఁ ♦ డేకమతిని
జాతిమతభేదముల మాని ♦ సర్వసమతఁ
జనుల కుపకార మొనరించు ♦ పనులె చేయు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 34

సీ. పక్షి డన్నము వెట్టు ♦ పతికిఁ బ్రాణం బైన
నెమ్మి నోసంగు శ్వా ♦ నమ్ము మేలు
పచ్చిక మెసవి యా ♦ హ్యాయమానంబుగా
నమృతంబు పిదికెడు ♦ నావు మేలు
ఇంతనీరముఁ గొని ♦ యెంతయు మధురజ
ల మ్మిచ్చునారికే ♦ ళమ్ము మేలు
జల మిడువారికి ♦ ఫలములే కాకుండ
కాయమే యొప్పించు ♦ కదళి మేలు

గీ. నీదయావృష్టి నిరతంబు ♦ నెగడుచుండి
హృదయకుసుమంబు నీకుస ♦ ర్పింపలేని
కూళనరపశుపునకంటెఁ ♦ గోటిరెట్లు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 35

సీ. తరణితాపమున సం ♦ తప్తంబు లైనను
దమనీడ లోరులకు ♦ దయ నొసంగు
ఱివ్వన ఱాళ్లచే ♦ ఱువ్విన సహించి
పక్వఫలంబులఁ ♦ బ్రీతిగఁ బెట్టుఁ
దలమీఁది కెక్కి స్వ♦త్వములు సల్పెడునట్టి
ప్రాణికోటులకు సం ♦ వాస మిచ్చు
సత్కీర్తి నైచెడువారి ♦ కొఱకును సౌఖ్యముల్
దారకొనఁ జేయును ♦ మఱచి కీడు

గీ. నౌర! తమజీవనములోన ♦ నమల మైన
ధర్మమే బోధసేయు నీ ♦ తరులుగూడఁ
బరఁత నినుఁ గొల్చునాభక్త ♦ వరునిఁ బోలి
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 36

సీ. 'నానకు' శుద్ధవి ♦ జ్ఞానపరితాపముల్
'గోవిందసింహు' లోఁ ♦ గొమరు మిగిలె
'రామమోహను' నిస ♦ ద్రమణీయ తేజమ్ముల్
'దేవేంద్రనాథు' లోఁ ♦ దేజరిల్లె
'శ్రీదయానందు' ♦ చిత్రపరిదీప్తులు
'లేఖరాము' నియందు ♦ లీల సలిపె
'శ్రీవివేకానందు' ♦ చిత్తంబులోపలఁ
'బరమహంసు' నికళల్ ♦ పరిజ్వరిల్లెఁ

గీ. దరణి తేజంబు చంద్రులో ♦ దనరుకరణి
హృదయమోదమ్ము మోమునఁ ♦ బొదలునట్లు
నీమహిమ భక్తవరునిలో ♦ నెగడురీతి
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 37

సీ. భూరిసారంబులఁ ♦ బొల్చు ప్రోవులుగాని
కొండలు గుండుల ♦ పిండు గాదు
జీవనాధారమై ♦ చెల్లుధారలుగాని
వృష్టిశీకరముల ♦ వితతి గాదు
ప్రాణిసంత్రాణైక ♦ ప్రబల తేజముగాని
రవికిరణమ్ముల ♦ రాజి గాదు
భవదీయశక్తిప్ర ♦ భాపుంజములు గాని
బ్రహ్మాండములు భూత ♦ పాళి గాదు

గీ. హృదయ మిది నిన్ను వీక్షింప ♦ నిచ్ఛయించు
జ్ఞానులకు సూక్ష్మదర్శి నీ ♦ నామమంత్ర
రాజమే కాని మాంసంపు ♦ రాశి గాదు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 38

సీ. నీమహామహిమచే ♦ నిఖలబ్రహ్మాండముల్
దివి విమానములట్లు ♦ తేలుచుండు
నీమహాశక్తిచే ♦ నెటి బొంగరమ్ముల
తీరున గిరగిరఁ ♦ దిరుగుచుండు
నీమహాశాసన ♦ నియతిచే నొండొంటిఁ
దాఁకక తమదారిఁ ♦ దరలుచుండు
నీమహాదీప్తిచే ♦ నిండురసంపుగుం
డులమాడ్కి నిగనిగ ♦ వెలుఁగుచుండు

గీ. నహహ ! నీమహిమాదుల ♦ యద్భుతంబుఁ
దలఁచినంతన దేహంబు ♦ పులకరించి
కనుల నానందబాష్పముల్ ♦ గ్రమ్మికురియు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 39

సీ. నీరమ్ముచే నిండి ♦ నింగిపైఁ దోఁతెంచు
ప్రావృట్పయోదముఁ ♦ బౌఱఁ జూచి
చివ్వనఁ బురివిచ్చి ♦ చిత్రతరంబుగా
నెమ్మి నాట్యముసేయు ♦ నెమ్మివాడ్క
సంపూర్ణకరుణాప్రి ♦ సారి యాసీరూపు
తనహృదయాంబర ♦ స్థలిని దోఁప
సత్యద్భుతంబుగా ♦ నృత్యంబుఁ గావించు
సనుపమానందను♦ధాబ్ధిఁ దేలి

గీ. భక్తినిష్ఠాగరిష్ఠుఁ డై ♦ భవసముద్ర
పారమున నిల్చి పొల్చెడు ♦ భవ్యయశుఁడు
విమలచారిత్రభూషిత ♦ విబుధవశుఁడు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 40

సీ. ధ్రువసమీపమ్మునం ♦ దున దృష్టిసారింప
వింతలు కనులకు ♦ విందుఁ గొలుపుఁ
దరణి గుండ్రముగాఁగ ♦ దిరుగున ట్లగపడు
నాఱునెల ల్పగ ♦ లగుచు నుండు
మఱియాఱుమాసమ్ము ♦ లరుణోదయమ్మునాఁ
జిత్రప్రభలచేతఁ ♦ జెన్నుమీఱు
నపు డంబరముఁ జూడ ♦ నంద మౌరంగుల
పట్టు చుట్టును గట్టి ♦ నట్టులుండు

గీ. సర్వవస్తుప్రదర్శన ♦ శాల యైన
సృష్టిలోపల నేమేమి ♦ చిత్రములను
గూర్చినాఁడవో తెలియంగ ♦ నేర్చు నెవఁడు?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 41

సీ. రామకథాసుధా ♦ రసము వర్షించిన
'యాదికవీంద్రు' ని ♦ యమలమతికి
నాటకసంధాన ♦ ధాటీవిహారి యా
'కాళిదాసు' నికళా ♦ కలితమతికి
ప్రౌఢమహాకావ్య ♦ రచనాధురీణుఁ డౌ
'శ్రీహర్షకవి' ♦ వర్యు ♦ చిత్రమతికి
శబ్దప్రయోగకౌ ♦ శలవిదగ్ధుండగు
'భట్టబాణు' నిమహా ♦ భవ్యమతికిఁ

గీ. జండతరశబ్దరుచిర ప్ర ♦ హర్మ్యండమునకు
దండమైపొల్చు 'దండి' యు ♦ ద్దండమతికి
నాలవాలము నీదువి ♦ శాలమహిమ,
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 42

సీ. 'నన్నయ' నీశర ♦ ణంబు నొందక యున్న
'వాక్ఛాసనుం' డయి ♦ వఱలువాఁడె?
'తిక్కన' నీభక్తిఁ ♦ దేలియాడక యున్నఁ
'గవిబ్రహ్మ' యై కీర్తిఁ ♦ గాంచువాఁడె?
'పోతన' నినుఁగాంచి ♦ పొంగిపొల్వకయున్న
'సహజపాండిత్యుఁ' డై ♦ చనెడువాఁడె?
'శ్రీనాథుఁ' డే నిన్నుఁ ♦ జింతింప కుండిన
'గవిసార్వభౌముఁ' డై ♦ క్రాలువాఁడె?

గీ. 'నాచనాన్వయశ్రీసోమ ♦ నాథసుకవి'
సర్వ మర్పించి నీసేవ ♦ సలుపకున్న
భవ్య 'సర్వజ్ఞ' చిహ్నుఁడై ♦ ప్రబలువాఁడె?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 43

సీ. విశ్వేశ్వరుండవై ♦ వెలయునీవు వసించు
సకలాండములు వార ♦ ణాసి మాకుఁ
బతితపావనకార్య ♦ బద్ధ మౌనీదయా
వాహిని గంగాభ ♦ వాని మాకుఁ
జాంచల్యరహితమై ♦ సద్భక్తిఁ బొల్చునీ
కూర్చుచిత్తము పంచ ♦ క్రోశి మాకుఁ
బ్రాణిమాత్రమునకు ♦ భద్రమే కోరుచుఁ
గావించుపనులు నీ ♦ సేవ మాకు

గీ. మూఢవిశ్వాసములఁ గట్టి ♦ మూలఁ బెట్టి
నిన్ను నిరతంబు హృదయసా ♦ న్నిధ్యమందు
మోదమునఁ జూచి పొంగుటే ♦ ముక్తి మాకు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 44

సీ. అఖిలాండముల నిండి ♦ యలరు చుండెడునీకు
నాలయంబును గట్టఁ ♦ జాలు నెవఁడు?
గణనకు మీఱిన ♦ గుణములు గలనీకు
సరియైనపేర్వెట్టఁ ♦ జాలు నెవఁడు?
ఆద్యంతములు లేని ♦ యప్రమేయుని నిన్ను
సాంతంబుగాఁ జూడఁ ♦ జాలు నెవఁడు?
ఆత్మకు నాత్మయై ♦ యతిసూక్ష్మనన్నువై
కాంతిలునిఁ బట్టంగఁ ♦ జాలు నెవఁడు?

గీ. పరమయోగీంద్రమానస ♦ పద్మములను
వేవెలుంగుల వెలిఁగించు ♦ విభుని నిన్ను
సర్వశక్తుని వర్ణింపఁ ♦ జాలు నెవఁడు?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 45

సీ. కవిముఖంబున మహా ♦ కవితాలహరి గంగ
నెనసి భోరునఁ బ్రవ ♦ హించుచుండ
శూరునిలో నుండి ♦ సూర్యతాపమువలె
నంతకంతకు శౌర్య ♦ మడరుచుండ
సుజ్ఞానిలోనుండి ♦ శుభ్రాంశుకిరణాళి
పగిదిఁ బ్రబోధముల్ ♦ ప్రబలుచుండ
సదయాత్మహృదయాన ♦ సంద్రంబుచందానఁ
గరుణ పైపైఁ బొంగి ♦ పొరలుచుండ

గీ. వారిపరిశుద్ధమానసాం ♦ భోరుహములఁ
గ్రాలుభక్తిమరందంబుఁ ♦ గ్రోలుచుండు
బంభరంబైననీప్రభా ♦ వమునఁ గాదె?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 46

సీ. అఱచేతనున్నట్టి ♦ యఖిలరాజ్యమ్ము వ
ర్జించి సత్కీర్తి నా ♦ ర్జించినాఁడు
అన్యాయ మొనరించు ♦ నాచార్యు నైనను
శిక్షించి నీతి ర ♦ క్షించినాఁడు
వృద్ధత్వమున వైరి ♦ వీరాగ్రగణ్యుల
వేఁటాడి శౌర్యంబుఁ ♦ జాటినాఁడు
శరతల్పగతుఁ డయి ♦ సకలధర్మంబులఁ
గఱపుచు శాంతంబుఁ ♦ గురిసినాఁడు

గీ. బ్రహ్మచర్యగరిష్ఠుఁ డై ♦ ప్రబలినాఁడు
నిన్ను నిరతంబు మదిలోన ♦ నిల్పినాఁడు
'భీష్ము' నంతటిభక్తుండు ♦ పృథ్వినెవఁడు?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 47

సీ. కని గంగఁ బాఱవై ♦ చినతల్లి కుంతికిఁ
గోరినకోర్కెలఁ ♦ గూర్మి నొసఁగెఁ
గపటంబుతో వచ్చి ♦ కవచకుండలములఁ
బురుహూతుఁ డడిగిన ♦ గరిమ నొసఁగెఁ
బెంచినవారలు ♦ బెస్తలే నైనను
మమతతో సకలస ♦ న్మాన మొసఁగెఁ
దనయుంతవానిఁగా ♦ మనిచిన కౌరవ
పతికి రణంబునఁ ♦ బ్రాణ మొసఁగె

గీ. దాతలకు దాత వగుటను ♦ దలఁచి నీకు
ముదముతోఁ దనపరిశుద్ధ ♦ హృదయ మొసఁగె
దాత యనఁ గర్ణుఁ డొక్కఁడే ♦ దాత భువిని
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 48

సీ. తనువుగాఁ దమ్ముల ♦ దయతోడఁ జూచెడు
నన్న లక్ష్మణునివె ♦ ద్దన్న యగుటఁ
బ్రిజల నెల్లను దన ♦ ప్రాణంబుగాఁ గాచు
ప్రభువు శ్రీకోసల ♦ ప్రభువె యగుట
సతిఁ దనయాత్మతో ♦ సమముగాఁ దలపోయు
భర్త శ్రీజానకీ ♦ భర్త యగుట
మాతాపితల నీప ♦ మానులుగా నెంచు
తనయుఁడు దశరథ ♦ తనయుఁ డగుట

గీ. నిన్ను నాత్మకు నాత్మగా ♦ నెన్ను యోగి
రాజయోగీంద్రుఁ డైన శ్రీ ♦ రాముఁ డగుట
రామునకు సాటియగురాజు ♦ రామరాజె
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 49

సీ. నరకునిచెఱఁ బడ్డ • నరనాథకన్యల
మానముఁ గాచిన • మహిమతోడఁ
బాడిఁ దప్పనియట్టి • పాండుపుత్త్రులఁబ్రోచి
ప్రతిన దీర్చినమహా • ప్రతిభతోడ
దీనాతిదీనుల • ధీరులుగా మార్చు
శక్తిగల్గినయోగ • శక్తితోడ
భక్తుఁ గుచేలుని • బాల్యమిత్త్రుని గృత
కృత్యుఁ జేసినశుభ్ర • కీర్తితోడ

గీ. నీదునాజ్ఞలఁ దలఁ దాల్చి • నెగడుచుండు
నీతిపరులను సేవించు • నియతితోడ
వెలుఁగు శ్రీకృష్ణుఁడొకవింత • వెలుఁగుగాదె?
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య! 50

సీ. 'సీతా' సతీమణి ♦ చెఱ నున్న సమయాన
నోదార్చినది భవ ♦ త్సూక్తి కాదె?
'పాంచాలి' బట్టంగ ♦ బఱతెంచుకీచకుఁ
బడఁదన్నినది భవ ♦ త్పదము కాదె?
'దమయంతి' నడవిలోఁ ♦ దాఁకవచ్చినవ్యాధు
రూపుమాపినది నీ ♦ చూపు కాదె?
'పద్మిని' జెఱఁగొన ♦ బలసివచ్చినమ్లేచ్ఛు
బలముఁ గూల్చినది నీ ♦ బలము కాదె?

గీ. సాధ్వులకు మానభంగంబు ♦ సలుప నెంచు
నీచులను బట్టి విదలించి ♦ నీఱుసేయ
నెడ తెగక వేచునది నీదు ♦ కడఁక కాదె?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 51

సీ. సీతామహాదేవి ♦ శ్రీరామచంద్రుని
వరియించె సుస్వయం ♦ వరమునందు
'దమయంతి' నలమహా ♦ ధరణీధవేంద్రుని
వరియించె సుస్వయం ♦ వరమునందు
'పాంచాలరాట్సుత' ♦ పాండవభ్రాత్రముఁబార్థు
వరియించె సుస్వయం ♦ వరమునందు
నట్టి స్వయంవర ♦ మకుగంటి పెండ్లిండ్లు
ప్రబలంగఁ జొచ్చెను ♦ బాల్యమందు

గీ. మజల విద్యాపరిపూర్ణలై ♦ మానవతులు
వరుని వరియించి సుస్వయం ♦ వరమునందుఁ
బార్థుఁ బోలినపుత్రులఁ ♦ బడయ నిమ్ము
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 52

సీ. 'సత్యభామాదేవి' ♦ సమరకౌశలమున
శౌరిని మెప్పించి ♦ సంతసించె
రణమున దశరథ ♦ ప్రభునకుఁ దోడ్పడి
'కేకయరాట్పుత్రి' ♦ కీర్తిఁ గాంచె
'దుర్గావతీదేవి' ♦ దుష్టుల ఖండించి
తనమానమును గాచి ♦ కొన గతించెఁ
'బద్మిని' శత్రుల ♦ బలములఁ జెండాడి
పతిఁ జెఱ విడిపించి ♦ భక్తి మించె

గీ. నాత్మరక్షాసమర్థమై ♦ యలరు నట్టి
యంగబలమును గ్రుంగని ♦ యాత్మబలము
గలుగుధీరలె నీకృపఁ ♦ జెలఁగువారు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 53

సీ. ‹ రాణీభవాని ' దా ♦ రాజ్యంబు సేయంగఁ
బ్రజలకుసౌఖ్యంబు ♦ ప్రబలుటకును
ధరణి ‹ యహల్యాంబ '♦దయతోడఁబాలింప
స్వర్గధామంబయి ♦ వఱలుటకును
‹ నూర్జహా ' నేలంగ ♦ నూత్నవైభవముల
నెలవుగా నిబ్భూమి ♦ యలరుటకును
‹ ఆమహావిక్టోరి ♦ యా ' మాత రక్షింప
శాంతమ్ము నాట్యమ్ము ♦ సలుపుటకును

గీ. స్త్రీలు పాలించుభాగ్యంబు♦క్షితికిఁ గల్గి
నప్పు డెల్లను సంతోష ♦ మబ్బుటకును
గారణము చూడ భవదీయ ♦ కరుణ గాదె?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 54

సీ. రామచంద్రునివంటి ♦ రమణునిఁ బెండ్లాడి
కుశలవులను బోలు ♦ కొడుకులఁ గని
పతిభక్తిలోపలఁ ♦ బ్రఖ్యాతిఁ గాంచిన
సతి సీత కైవడి ♦ చరితఁ గలిగి
పుట్టినయింటికి ♦ మెట్టినయింటికి
క్షీణింపఁ బోనిస ♦ కీర్తినించి
నీభక్తిలోపల ♦ నిరతంబు నెగడుచు
నానందమునఁ దేలి ♦ యాడుకొఱకు

గీ. జనన మొసఁగితి వనుబుద్ధి ♦ తనకు లేక
మానమును మాని సానిగా ♦ మనెడునట్టి
చానకంటెను శ్వానమ్ము ♦ చాల మేలు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 55

సీ. తిరిగినచో టెల్ల ♦ స్త్రీసమాజమ్ముల
నెలకొల్పు చుండెడు ♦ నెలఁతమిన్న
ఆంధ్రజాతికి నొక్క ♦ యాభూషణం బయి
యలరుచు నుండెడు ♦ లలితసుగుణ
సాధ్వీలలామల ♦ చారిత్రరత్నముల్
హారమ్ముఁ గూర్చిన ♦ యతులచరిత
యని తన్ను నందఱు ♦ గొనియాడ వెలసిన
యట్టి 'శ్రీభండారు ♦ అచ్చమాంబ'

గీ. నీదునాజ్ఞలఁ జెల్లించి ♦ నిష్కళంక
నీతిఁ దాఁ జరియించిన ♦ రీతి నెల్లఁ
దెలుప నినుఁ జేరవచ్చెనో ♦ దేవదేవ!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 56

సీ. నిప్పులఁ గురిసెడు ♦ నిండువేసవి నైన
వదలక వర్షించు ♦ వాన నైన
గజగజ వణఁకించు ♦ కడుశీతమున నైన
రేలైనఁ బవలైన ♦ రెంటనైనఁ
గోపించి పైఁబడు ♦ క్రూరునికడ నైనఁ
జెడఁదిట్టునీచుని ♦ చెంత నైన
విధివిఱుగడలేని ♦ వృత్తియందే యైన
దేశదేశములఁ ♦ దిరిగియైనఁ

గీ. గష్టపడి గడియించి రొ ♦ క్కమ్ముఁ దెచ్చి
తన్నుఁ బోషించుభర్తకుఁ ♦ దప్పి నడచు
సుదతి కిహపరసౌఖ్యముల్ ♦ సున్నసున్న
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 5

సీ. జాలవితంతుల ♦ పరితాపములఁ గూర్చి
వసరిన 'భగవతీ' ♦ జనని జనని
వరదయాశాలివై ♦ ప్రజలకు మఱవంగ
రాని 'విక్టోరియా' ♦ రాణి రాణి
తనదానమహిమచే ♦ ఘనగౌరవమ్ముల
దనరిన 'స్వర్ణమా' ♦ దాత దాత
'అమెరికా' చని భర్త♦యమలసంకల్పంబు
నలిపిన 'యానంద' ♦ సాధ్వి సాధ్వి

గీ. నిరుపమానందరూపుఁ డౌ ♦ నిన్ను మదిని
నిరతమును నిల్పి భజియించి ♦ నెగడినట్టి
భవ్య 'తరిగొండవేంకమ' ♦ భక్త భక్త
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 58

సీ. విద్య సరస్వతీ ♦ విగ్రహం బయి 'రమా'
రమణీలలామంబు ♦ రహిఁ వహించె
స్వర్ణ గేహాళి పేరఁ ♦ జారుకావ్య మొసర్చి
'కవిసరోజిని' మహా ♦ ఖ్యాతి వడసె
మహిళావినోదినీ ♦ మానపత్రికఁ గూర్చి
'కమలా' సతీతిల ♦ కంబు మించె
స్త్రీచికిత్సల నెల్ల ♦ సీమ నేరిచి వచ్చి
'శ్రీద్వారకాభాయి' ♦ చెన్ను మీఱె

గీ. 'సరళ' 'హారిదేవి' మొద లగు ♦ చారుమతులు
విమలగుణముల విద్దెల ♦ వెలసినారు
నీకృపామృతపూరంబు ♦ నెగడుకతన
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 59

సీ. శ్రీహరిశ్చంద్రునిఁ ♦ బ్రీతితో సేవించి
మహిమ మించినచంద్ర ♦ మతి యొకర్తు
రామచంద్రునిపాద ♦ రాజీవములఁ గొల్చి
ఖ్యాతి వహించిన ♦ సీత యొర్తు
సత్యవంతునికయి ♦ సకలార్తి నోర్చిన
చిత్రచారిత్ర సా ♦ విత్రి యొర్తు
ఏదేశలింగము ♦ వెంటధర్మము నంటి
చరియించురాజ్యల ♦ క్ష్మ్మ యొర్తు

గీ. మఱియుసత్కార్యశూరులై ♦ మహినివెలయు
భర్తలకుఁ దోడునీడలై ♦ పరగుసతులు
పూనిసిమెప్పవడసిన ♦ పుణ్యవతులు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 60

సీ. ఏరాజకన్యయు • సెలమిఁ బెండ్లాడని
పుట్టుగ్రుడ్డిని గోరి • చెట్టవట్టి
పతికి లేనిసుఖంబు • సతికిని దగ దని
కనులు గన్పడకుండఁ • గట్టు గట్టి
పుత్రులు వెక్కండ్రు • పుట్టిన నొకనిని
గనుఁగొనక మనసును • గట్టిపెట్టి
సమరోన్ముఖుండయి • కొమరుండు మ్రొక్కినఁ
బాడి గెల్చుత మని • వరము పెట్టి

గీ. భర్త వెంబడి నడవికి • బయలుదేరి
కష్టముల కోర్చె • 'గాంధారి' • కడఁక మీఱి
యింతకంటెను భక్తిలో • నెక్కువేరి
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య! 61

సీ. నీకరుణావృష్టి ♦ నెగడఁ 'కౌసల్య' కు
రామచంద్రుఁడు పుట్టి ♦ రహిని గూర్చె
నీయనుకంపచే ♦ నెమ్మి 'దేవకి' కి శ్రీ
కృష్ణుఁ డుద్భవమంది ♦ కీర్తిఁ జేర్చెఁ
గృష్ణభూవిభుఁడు నీ ♦ కృపచేత 'నాగమాం
బా' సాధ్వి కుదయించి ♦ వాసి నించె
నీదయచే 'జిజా' ♦ నిర్మలాత్మకు శివా
జీ జనియించి ప్ర ♦ సిద్ధిఁ దెచ్చె

గీ. నీకటాక్షంబు గల్గిన ♦ నెలఁతమిన్న
నుగుణరత్నంబుగా వెల్గు ♦ సుతునిఁ గాంచి
కనుపుచల్లఁగ బ్రదుకు నీ ♦ వుసమియందు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 62

సీ. మిసమిసల్ చిమ్మెడు ♦ మెత్తనిపువ్వుల
సీవు మరందంబు ♦ నించి నట్లు
ముద్దుపలుకులఁగులుకు ♦ పద్దెములను 'మొల్ల'
రామకథామృత ♦ రసము నించె
నారఁబెట్టినయట్టి ♦ యచ్చంపుఁబాలలో
గరళమ్ము సర్పమ్ము ♦ గ్రక్కినట్లు
కదళికాపాకపుఁ ♦ గయితలోఁ జెడుకత
మూర్ఖురాలైకూర్చె ♦ 'ముద్దుపళని'

గీ. కానఁ గాంతురు నీనయా ♦ గారమైన
సజ్జనావళిలోపల ♦ సంతతంబు
మొల్లకీర్తిని, నపకీర్తి ♦ ముద్దుపళని
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 63

సీ. పట్టాభిషేకంబు ♦ వనవాసముగ మాఱఁ
జింత 'శ్రీరాము' నిఁ ♦ జేర కునికిఁ
దనసతీమణిఁ దానె ♦ తునుమఁ గల్గినవేళ
వగ 'హరిశ్చంద్రు' ని ♦ వంచ కునికి
దర్పించి తండ్రి బా ♦ ధలుపెట్టుసమయాన
వంత 'ప్రహ్లాదు' ని ♦ వాల్చ కునికిఁ
దనదుసర్వస్వంబు ♦ ధారవ్రాపట్టున
శోకంబు 'బలి' వైపు ♦ చూడ కునికిఁ

గీ. గారణము వారిమానన ♦ కమలమందు
సుస్థిరంబుగఁ బొల్చెడు ♦ శుద్ధమైన
భక్తియే కాక మఱి వేరు ♦ శక్తి యున్నె
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 64

సీ. బానిసవారల • బంధవిముక్తికై
జంకక పోరిన • ‘ లింకె ’ నొకఁడు
“ పోపు ” లదార్జన్య • మును ధిక్కరించిన
యుత్తమయోధుఁడౌ • “లూథ” రొకఁడు
నరకంబులుగ నున్న • చెఱలను సవరింపఁ
బూనిన “ విల్బరు • ఫోరు ” సొకఁడు
ఖొజ్జాలఁ గల్పించు • కూరిరకార్యంబును
ఖండింపఁ బుట్టఁబో • నుండు నొకఁడు

గీ. లోకశోకంబు లార్పఁ బ్ర•లోభములను
వదలువారలు వీరలె • వ్వారికైన
వందనీయులు నీభక్త • వరులు గాన
సకలకల్యాణగుణధన్య ! • సర్వమాన్య ! 65

సీ. బొమ్మంబులోపల • "వాట్సు" నకెంతయు
నెలమితో దర్శన • మిచ్చినావు
పైనుండి రాలిన • పండుచే "న్యూటను"
చిత్త మాకర్షించి • చెలఁగినావు
"ఎడిసను" నాకర్షింప•నడి "ఫోనోగ్రాఫు" లో
వేడుకతో మాట • లాడినావు
వింతగా మెఱపున• "బెంజెమను-ఫ్రాంక్లిను"
తోడ దాఁగిలిమూఁత • లాడినావు

గీ. "మార్కొని" కిఁ దీఁగెలేనట్టి•మార్గమందు
వార్తలను బంపి యానంద • వార్ధిలోనఁ
దేల్చినాఁడవు నీకృప • తేటపడఁగ
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య! 66

సీ. దేశభక్తులమహా ♦ దివ్యచారిత్రముల్
మించినపేద్క నా ♦ లించుదినము
దీనులయాపదల్ ♦ దీర్పంగ ధనమును
హెచ్చినతమిని వె ♦ చ్చించుదినము
వివిధవిద్యలయందు ♦ విఖ్యాతు లగువారి
నెలమి మీఱఁగ గార ♦ వించుదినము
బంధుమిత్రాదుల ♦ బాగు నోగును గని
యెంతయుఁ బ్రీతి మ ♦ న్నించుదినము

గీ. నిన్నుఁ గరుణాస్వరూపుని ♦ నిష్కళంక
భక్తితోఁ గొల్చిపొల్చునా ♦ భాగ్యదినము
దిన మగునుగాక తక్కిన ♦ దినము దినమె ?
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 67

సీ. భక్తి భీష్ముం డని ♦ పఖ్యాతి వడసిన
'శివనాథశాస్త్రి' తోఁ ♦ జెలిమి నెఱపి
కార్యశూరుండును ♦ గరుణానువర్తి యా
'వీరేశలింగార్య' ♦ దారిఁ ద్రొక్కి
పాంచాల మండలి ♦ భక్తాగ్రమణులలో
'గురుదత్తవిద్యార్థి' ♦ గుణముఁ గలిగి
యున్నికీడులు మూఁడి ♦ తన్ను బాధించిన
నిన్నుఁ జిత్తమునందు ♦ నిలిపి యోర్చి

గీ. పిన్నయయ్యును, భక్తిలోఁ ♦ బెద్దయగుచు
దేశరాజాన్వయాగార ♦ దీప మయిన
'పెద్దబాపయ్య' కిల నెవ్వ ♦ రుద్ధియయ్య!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 68

సీ. ప్రాచీనభారత • భవ్యదృశ్యంబుల
బుద్ధిలోఁ దలపోసి • భువన మెఱుఁగ
నమూల్యచిత్రముల • నలవరించుట కాక
కడుఁ జిత్రముగ జీవ • కళల నించి
జాతిజీవనములో • నూతనోజ్జీవంబు
చిత్రచాతురిచేతఁ • జెలఁగ నిచ్చి
యా సేతుశీతమ • హాచలపర్యంత
భరతభూమికి గౌర • వంబుఁ గూర్చి

గీ. యింటనింటను గంటికి • నింపు నింపి
పూర్వచారిత్రములబుద్ధి • పాదుకొఁ జేసి
కీర్తి 'రవివర్మ' గనుట నీ • కృపను గాదె?
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య! 69

సీ. సకలరసంబులు ♦ శబ్దంబులను గూర్చి
చెవిగుండ మనసులోఁ ♦ జేర్చు సుకవి
అఖిలరసంబుల ♦ నాకారములఁ గూర్చి
కనుమూలమున బుద్ధిఁ ♦ జొనుపు శిల్పి
కను లేనివానికిఁ ♦ గవి యెక్కుడుగఁ దోఁచు
చెవిటికి నధికుఁడై ♦ శిల్పి దోఁచుఁ
గనులును గర్ణముల్ ♦ గలవాని కిరువురు
సమముగాఁ దోఁతురు ♦ జగతియందుఁ

గీ. గవుల శిల్పుల నిర్మించి ♦ కనులు చెవులు
మాకు నీవు ప్రసాదింప ♦ మహిమ లెల్లఁ
జూచుభాగ్యంబు సమకూరు♦చుండుఁ గాదె?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 70

సీ. ఎవ రెఱుంగఁగ రాని ♦ యేకాంతముననుండి
యంతయు నెలమి వీ ♦ క్షింతు వనుచు
వీక్షించి దుష్టుని ♦ విపరీతచర్యల
కెంతయుఁ గనలి శి ♦ క్షింతు వనుచు
శిక్షించి పరిశుద్ధ ♦ చిత్తునిఁగాఁ జేసి
వింతగా మఱిపరీ ♦ క్షింతువనుచు
నాపరీక్షను దేర ♦ నచలభక్తికి మెచ్చి
చింతలఁ దీర్చిర ♦ క్షింతు వనుచు

గీ. రక్షణము సేసి మోక్షసా♦మ్రాజ్యమునకుఁ
బట్టభద్రు నొనర్చి చే ♦ పట్టు దనుచుఁ
బలుకు చుందురు నిన్నుఁ గన్న♦భక్తవరులు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 71

సీ. అత్యద్భుతంబు లౌ ♦ నఖిలబ్రహ్మాండముల్
జీవాణుకోట్లని ♦ చెప్పువారు
విశ్వ మంతయు మహా ♦ విద్యుత్తరంగాళి
విలసనం బని నొక్కి ♦ తెలుపువారు
లోకజాలము లెల్ల ♦ నేకరసంబైన
ప్రకృతిజాలం బని ♦ పలుకువారు
పరమాణు వతిసూక్ష్మ♦తరమైనయొకవింత
గ్రహమండలం బని ♦ కఱపువారు

గీ. అప్రమేయుండ వగునిన్ను ♦ నరయ నెంచి
ప్రబల మౌబుద్ధిబలమునఁ ♦ బరుగు లెత్తి
యలసి నిలిచినవార లో ♦ యనుఁగుఁదండ్రి!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 72

సీ. భవదీయమహిమంబుఁ♦బ్రకృతిసౌందర్యంబు
నందుఁ గొందఱు గాంచి ♦ యలరుచుంద్రు
కొందఱు హృదయార ♦ విందమ్ములోనినుఁ
గని హర్షమగ్నులై ♦ క్రాలు చుంద్రు
తమజీవనములోన ♦ దర్శించి నినుఁ గొంద
ఱానందపరవశు ♦ లగుచు నుంద్రు
వివిధమానుపజాతి ♦ వృత్తమ్ములను నినుఁ
బొడఁగాంచి కొందఱు ♦ పొంగు చుంద్రు

గీ. సర్వమున నిన్నుఁ గనుఁగొని♦సంభ్రమమున
నద్భుతంబుగ నీయాజ్ఞ ♦ ననవరతము
సలుపు చుందురు కొందఱు ♦ జగతిలోన
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 73

సీ. కోర్కులై సంసార ♦ ఘోరమహారణ్య
మందునీ తేజంబు ♦ నొంది చొచ్చి
నిఖిలమూఢాచార ♦ నిబిడాంధకారమ్ము
సరకుసేయక నీతి ♦ సంచరించి
భవదీయభక్తియు ♦ పదునైనవాలునఁ
ఘోరపాపమృగాళిఁ ♦ గూల నడఁచి
సాధుల దీనుల ♦ సంతాపనములఁ దీర్చి
యాదర్శమూర్తులై ♦ యలరు చుండి

గీ. మఱల నినుఁ జేర వచ్చెడు♦మహితమతులు
భూమిలోపల నవతార ♦ పురుషు లనఁగ
నక్షయంబైన కీర్తి చే ♦ నమరుచుంద్రు
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 74

సీ. కన్నులారా! మీరు ♦ కరుణాస్వరూపునిఁ
గనుఁగొన సాయంబు ♦ గండు! రండు!
వీనులారా! మీరు ♦ విభునిశాసనముల
నెలమి నాలింపంగ ♦ నిండు! రెండు!
చేతులారా! మీరు ♦ చిత్తాబ్జమిత్రునిఁ
దవిలి సేవింప సి ♦ ద్ధంబు గండు!
హృదయమా! నాథుఁడు ♦ ముదముతో నీలోనఁ
గనఁబడ నున్నాఁడు ♦ కదలకుండు!

గీ. మనుచుఁ బరివారముల కెల్ల ♦ నాజ్ఞ యొసఁగి
వేడ్కతో నిన్ను వీక్షింప ♦ వేచియుండు
భక్తునకుఁ దక్షణమ ♦ తోఁచుపభుఁడ వీవు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 75

సీ. నీకటాక్షము జాఱ ♦ నిముసంబులోపల
బ్రహ్మాండములు భస్మ ♦ రాసు లౌను
నీకటాక్షము మీఱ ♦ నిమిషార్ధమున భస్మ
రాసులు బ్రహ్మాండ ♦ రాసు లగును
నీవు చే వీడిన ♦ నిర్జరేంద్రుం డైన
క్షణములోపలఁ ♦ గ్రింద జాఱి పడును
నీవు చేపట్టిన ♦ నీచుఁ డైనను దక్షి
ణంబున సామ్రాజ్య ♦ నాథుఁ డౌను

గీ. నిగ్రహానుగ్రహంబుల ♦ నిరుపమాన
శక్తియుక్తుండ వగుటను ♦ సర్వశక్తి
మంతుఁ డందురు నిన్ను స ♦ మస్తజనులు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 76

సీ. తొమ్మిదినెలలు గ ♦ ర్భమ్మున మోచి నొ
ప్పుల కోర్చి కనెడుఁ బ్ర ♦ భూత మాత
యేతఱి బిడ్డకు ♦ నేమి వచ్చునో యని
భీతిల్లు కరుణాన ♦ మేత మాత
మలమూత్రములుమీఁద ♦ సలిపిన విసువక
పోషించు నట్టిప్ర ♦ పూత మాత
తెగులువచ్చినవేళఁ ♦ బొగులుచు మెలఁకువఁ
గలిగి వర్తించు వి ♦ ఖ్యాతమాత

గీ. పరమపావనగుణగణ ♦ భరితమాత
యట్టిమాతను సేవించు ♦ నట్టి చేఁత
నీకుఁ గూర్చినచేఁత లో ♦ కైకమాత!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 77

సీ. రక్షింగుటుంబభా ♦ రము నెల్ల వహియించి
వారక పనిఁ జేయు ♦ వాఁడు తండ్రి
యింట నెవ్వరి కెప్పు ♦ డేమి కావలసినఁ
బనిపూని తెచ్చెడు ♦ వాఁడు తండ్రి
గృహకార్యములయందు ♦ గృహిణికిఁదోడ్పడి
వర్తించు చుండెడు ♦ వాఁడు తండ్రి
మందిరమ్మున మహా ♦ నందమ్ము గలుగంగఁ
బరమమైత్రిని గూర్చు ♦ వాఁడు తండ్రి

గీ. వసుధలోఁ దల్లి సరితూఁగు ♦ వాఁడు తండ్రి
అట్టితండ్రిని గొల్వని ♦ యట్టివాఁడు
బ్రతికి చచ్చినవాఁ డన ♦ వచ్చుఁ దండ్రి!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 78

సీ. తనజన్మకారకుల్ ♦ తలిదండ్రు లగుటను
భావించి వారిని ♦ దేవతలుగఁ
దనతల్లిపేర్వెట్టి ♦ దానధర్మములఁ
బడఁతులదుఃఖముల్ ♦ వాయఁజేసి
దీనుల దైన్యంబు ♦ దీర్పఁగాఁ దనతండ్రి
పేరిడి సత్కార్య ♦ వితతి సల్పి
మాతాపితల నిట్లు ♦ మన్నించి భక్తితో
భవదీయకరుణకుఁ ♦ బాత్రుఁ డగుచు

గీ. స్త్రీలు దీనులు దీవెనల్ ♦ చాల నొసఁగ
జననసాఫల్య మొనరించు ♦ కొనెడునట్టి
తనయుఁడొక్కఁడు వంశపా♦వనుఁడుచాలు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 79

సీ. వేర్వేరురుచులచే ♦ విందులుగొలిపెడు
పలుతెఱంగులమంచి ♦ పండు లుండఁ
దలఁచిన నోరూరు ♦ తాలింపులకుఁ జాలు
గణనకుమీఱుశా ♦ కంబు లుండ
దిన మొక్కదినుసుగాఁ ♦ దనియుండఁగలమేల్మి
పలురకంబులపిండి ♦ వంట లుండ
గరగరఁ గరఁగిపో ♦ వరుగులు వడియాలు
గడుఁ జవిగలయూరు ♦ గాయ లుండఁ

గీ. బాలు పెరుఁగు సమృద్ధిగాఁ ♦ బరగు చుండఁ
గనికరము మాని మాంసంబుఁ ♦ దినమరగిన
క్రూరమతి కేడ? నీభక్తి ♦ కుమతి కేడ?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 80

సీ. బడలికఁ దీర్చుకు ♦ బంధువుగాఁ దోఁచి
పిమ్మటఁ బీలిచి ♦ పిప్పిచేయుఁ
జిత్తమున్ వికసింపఁ ♦ జేయున ట్లగపడి
చేయఁగూడనిపనుల్ ♦ సేయ నిచ్చు
నప్పటి కప్పుడా ♦ ప్యాయమానం బయి
విపరీతదాహంబు ♦ వెనుకఁ గూర్చు
నంత కంతకు మితి ♦ నభివృద్ధికిని దెచ్చి
కొనకు మేరను మీఱి ♦ కొంపఁదీయుఁ

గీ. బుట్టుకను వ్యర్థపఱచుపె ♦ న్ఖ్యాత మగుచు
నీకు దూరంబుగా నుంచు ♦ నీతిఁ జెఱచుఁ
గానఁ ద్రాగుడుకంటెను ♦ గలదె కీడు?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 81

సీ. హాయిగా వీచుచు ♦ నాయాసమును దీర్చు
మహిమ నొప్పెడుమంద ♦ మారుతమును
ఆప్యాయమానంబు ♦ లమృతతుల్యంబులు
నిర్మలంబులు నైన ♦ నీరములును
అవయవంబుల కెల్ల ♦ నను వైనబలమును
బొనఁగించుమృష్టాన్న ♦ భోజనమును
అంతకు మీఱిన ♦ యతిశయసౌఖ్యంబు
నెమ్మదిలోఁ గూర్చు ♦ నిద్దురయును

గీ. నీప్రసాదంబుచేఁ గల్గి ♦ నెగడుచుండ
వానితోఁ దృప్తిఁబొందుట ♦ మాని మద్య
పాన మొనరింప నిహమును ♦ బరము చెడదె!
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 82

సీ. కని కడు గారాబ ♦ మునఁ బెంచుచుండిన
తల్లిదండ్రులఁ బ్రాపు ♦ నెల్ల వదలి
యాటపాటలఁ దన్ను ♦ నలరించుచుండిన
తనదుతోఁబుట్టు లం ♦ దఱిని వదలి
యిరుగునఁ బొరుగున ♦ నెలమితోఁ గ్రీడల
సలుపుచుండినయట్టి ♦ సఖుల వదలి
పలుమాఱుఁజూచుచుఁ ♦ బలుకరించుచునున్న
మితిలేనిబాంధవ ♦ ప్రీతిని వదలి

గీ. సర్వమును భర్తయే యని ♦ శ్రద్ధతోడ
వచ్చి కొల్చెడుసాధ్విని ♦ వదలిపెట్టి
కష్టములఁ బెట్టువాఁడెపో ♦ కటికవాఁడు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 83

సీ. మానుషజన్మంబు ♦ మాన్యంబుగాఁ జేయఁ
గార్యంబు లెన్ని యో ♦ కలిగియుండఁ
జీల్చాడు వారును ♦ జీటికిమాటికిఁ
బోట్లాడు వారును ♦ బుడ్లుగొట్టి
కొట్లాడువారును ♦ కనికరమును మాని
కోళ్ళపందెముఁ జూచి ♦ కులుకువారు
వెలలేనివీర్యంబు ♦ వేశ్యలపాల్సేసి
యిల్లాలి నింట నే ♦ డ్పించువారు

గీ. స్వర్గమును నారకంబుగ ♦ సలుపువారు
దేవ! వీరిని నీ వాక ♦ దెబ్బఁ గొట్టి
మంచిమార్గానఁ బెట్టు నీ ♦ మహిమవలన
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 84

సీ. సకలవిద్యలలోని సారంబు ♦ గ్రహియించి
సర్వభూతములందు ♦ సమత నుంచి
భావంబుఁ గరుణాప్రి ♦ వాహంబుచే నించి
తవిలి నీయాజ్ఞ నా ♦ దలధరించి
యభిమానమునుగూల్చి ♦ యాగ్రహంబునుగా
కలుషజాలము నెల్లఁ ♦ గడిగివైచి [ల్చి
యందజిహ్మదయార ♦ విందమ్ములను భక్తి
రసమును గురిపించు ♦ రక్తి మించి

గీ. సుగుణమణిహారసూత్రమై ♦ సొంపుగుల్కు
వినయసూత్రంబు ధరియించి ♦ వెలుఁగుచుండు
వాఁడెపో బ్రాహ్మణుం డన ♦ వసుధయందు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 85

సీ. దీనరక్షణకళా ♦ దేదీప్యమానుఁ డై
విషయభోగాసక్తి ♦ విముఖుఁ డగుచు
భూరిదానవినోద ♦ పారిజాతం బయి
కూర్మిరమహీజకు ♦ తార మగుచు
వివిధవిద్వద్బృంద ♦ విబుధనాథుం డయి
మూఢులపాలికి ♦ మూఁక యగుచు
భవదీయమహిమాను ♦ వాదనవందిమై
పాపుల కడరుద ♦ వాగ్మి యగుచు

గీ. భవ్యకరుణోపవీతసం ♦ బద్ధశౌర్య
ఖడ్గభూషణకాంతిచేఁ ♦ గ్రాలుచుండు
వాఁడెపో క్షత్రియుం డన ♦ వసుధయందు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 86

సీ. కృషిశిల్పవాణిజ్య • వృత్తుల ధనమును
విరివిగాఁ గూరిచి • వృద్ధిఁ జేసి
లోభంబు విడనాడి • లోకైకహితకార్య
ములయందు ధారాళ • ముగ నొసంగి
యుపకర్తుండని • యందఱుఁ బొగడంగఁ
బరమవిఖ్యాతిచేఁ • బరిఢవిల్లి
నీభక్తిలోపల • నిరతంబు మగ్నుఁడై
యానందమునఁ దేలి • యాడు చుండి

గీ. క్షమయు సత్యంబు దయ యను • సమములైన
మూఁడుపోఁగులు దాలిచి • పొలుచుచుండు
వాఁడెపో వైశ్యరత్నంబు • వసుధయందు
సకలకల్యాణగుణధన్య ! • సర్వమాన్య ! 87

సీ. అవనికి సర్వస ♦ సాఖ్యధ్యయక నామంబు
సార్థకం బగునట్లు ♦ శ్రీమల కోర్చి
సకలధాన్యంబుల ♦ సర్వశాకంబులఁ
బలు తెఱంగుల మంచి ♦ పండ్ల నెల్ల
విరివిగాఁ బండించి ♦ సిరులను గడియించి
నీతిమార్గమునందు ♦ నెగడుచుండి
పరిపూర్ణకరుణతోఁ ♦ బసులను బోషించి
పాఁడి సమృద్ధిగాఁ ♦ బడయుచుండి

గీ. అన్నదాతగ నందఱుఁ ♦ దన్నుఁ దలఁచి
దండములు వెట్టునంతయు ♦ ద్దండభక్తి
తోడఁ బొల్చెడువాఁడె శూ ♦ ద్రుండనంగ
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 88

సీ. నీతిబాహ్యముగాని ♦ నిర్మలవృత్తిని
ఎవరు దాల్చిన నేమి? ♦ హేయ మగునె?
విద్వాంసులును మఱి ♦ విమలవర్తనులగు
విబుధులు చేపట్ట ♦ వృత్తు లెల్ల
వికసించు దేశంబు ♦ విద్యానివాసమై
విరివిగా సిరులచే ♦ విఱ్ఱవీఁగు
దేశస్థులకు నెల్ల ♦ దివ్యతేజం బబ్బుఁ
గరము వెలుంగు శ్రీ ♦ భరతమాత

గీ. కాని నీభక్తి గలుగక ♦ కలసి మెలసి
యందఱును నొక్క-యనుకూల ♦ మైనమార్గ
మందు వర్తించు టె ట్లబ్బు? ♦ నప్రమేయ!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 89

సీ. కన్నులు చల్లని ♦ కాంతు లీనుచు నుండఁ
బలుకుల నమృతంబు ♦ లొలుకుచుండఁ
గరుణచే హృదయంబు♦కరఁగిపాఱుచునుండ
మోమున శాంతంబు ♦ పొదలు చుండ
హస్తంబు దీనుల కభయ ♦ మిచ్చుచునుండ
విజ్ఞానమున బుద్ధి ♦ వెలయు చుండఁ
బొంగి లోపలిభక్తి♦పొరలి వచ్చుచు నుండఁ
దలమీఁద వినయంబు ♦ గులుకు చుండ

గీ. మించి లోకంబు లేల నే ♦ తెంచుయోగి
యోగి యగుఁగాక తక్కిన ♦ జోగు లెల్ల
యోగులౌదురె? ఋషిహృద్య!♦యోగి వేద్య!
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 90

సీ. మతి గ్రహింపఁగ లేని ♦ యతివేగమునఁ దమ
గతులు దప్పక పాఱు ♦ గ్రహములట్లు
పేర్లక వడిఁ బాఱు ♦ పొగబండ్ల నిర్మించు
శక్తి నిచ్చినది నీ ♦ శక్తి కాదె?
కుందక డిందక ♦ కొల్లగా భూమిపైఁ
గాంతులఁ జిమ్ము భా ♦ స్కరునికరణి
వెలుఁగువిద్యుద్దీప ♦ ముల వెలిఁగించెడు
మహిమఁ గొల్పినది నీ ♦ మహిమ కాదె?

గీ. సకలమును నీవు సృజియించు ♦ సరణిఁ దోఁప
యంత్రముల నెల్ల నొనరించు ♦ నట్టిబుద్ధిఁ
బుడమిఁ బొడమించినది భవ ♦ ద్బుద్ధి కాదె?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 91

సీ. వింతగా స్వాంతముల్ ♦ వీక్షించునీవెపో
వేయిగన్నులవాఁడు ♦ విశ్వవేద్య!
పాపాటవుల నెల్ల ♦ భస్మంబు సేసెడు
నీవెపో కాలాగ్ని ♦ నిష్కళంక!
సంతాపముల నెల్లఁ ♦ జల్లార్చునీవెపో
పర్జన్యమూర్తివి ♦ పరమపురుష!
భక్తిఁ జిత్తంబునఁ ♦ బ్రజ్వరిల్లఁగఁ జేయు
నీవెపో యనిలంబు ♦ దేవదేవ!

గీ. నీస్వరూపంబులోపల ♦ నిఖిల మైన
భూతగణములగుణములు ♦ పొల్చుచుండు
నన్నిటికి నీవె యాధార ♦ మగుటఁ దండ్రి!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 92

సీ. కరుణాత్ములకు నీవు ♦ కరుణాస్వరూపివై
క్రూరులకును మహా ♦ క్రూరుఁ డగుచు
న్యాయవాదుల కీవు ♦ న్యాయస్వరూపి వై
యన్యాయపరులకు ♦ యముఁడ వగుచు
నీతిమంతుల కీవు ♦ నిర్మలమూర్తి వై
దుర్నీతిపరులకు ♦ దూరుఁ డగుచు
ధర్మాత్ములకు నెల్ల ♦ ధర్మస్వరూపి వై
ధర్మహీనులకు ని ♦ ర్దయుఁడ వగుచు

గీ. దుఃఖములచేతఁ దూలించి ♦ దోషములను
దుష్టులను శిష్టులుగ మార్చి ♦ శిష్టవరుల
రక్షణము సేయు చున్నావు ♦ రక్తిమీఱ
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 93

సీ. అఖిలభూతములపై ♦ నాజ్ఞ చెల్లించెడు
శక్తి గల్గుట దేని ♦ శక్తివలన
నడవిమెకంబుల ♦ నతిసాధువులఁ జేయు
యుక్తి గల్గుట దేని ♦ యుక్తివలనఁ
బినజాతివారలు ♦ పెనుజాతివారిపై
బలముఁ జూపుట దేని ♦ బలమువలన
జిక్కనినిను బట్టి ♦ చిత్తంబులోఁ గట్టు
మహిమ గల్గుట దేని ♦ మహిమవలన

గీ. నట్టిపరమాద్భుతం బైన ♦ యమలబుద్ధిఁ
గరుణ నీవు ప్రసాదించు ♦ కతనఁ గాదె
యల్పు లయ్యును నరు లిల ♦ నధికులౌట?
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 94

సీ. శ్రీనాథుఁ డైనను ♦ జిన్నపద్దెము సెప్పఁ
జాలునే నీదయ ♦ చాలకున్న?
నర్జునుం డైనను ♦ హస్త మించుక యెత్తఁ
జాలునే నీదయ ♦ చాలకున్నఁ?
జెలఁగి నారదుఁ డైనఁ ♦ జిన్నగీతము పాడఁ
జాలునే నీదయ ♦ చాలకున్న?
హనుమంతుఁ డైనను ♦ దృణమును మోయఁగాఁ
జాలునే నీదయ ♦ చాలకున్న?

గీ. గాన నీదయ గల్గెడు ♦ కరణి మెలఁగి
భక్తు లందఱుఁ దమతమ ♦ భక్తికొలఁదిఁ
గార్యసాఫల్యమును బొంది ♦ క్రాలుచుంద్రు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 95

సీ. బొబ్బిలిశ్రీరంగ ♦ భూజాని సకలంక
శౌర్యశోభితయశ ♦ స్సాంద్రుఁ జేసి
మాడభూషికులంపు ♦ మణి వేంకటాచార్య
సతులావధానవి ♦ ఖ్యాతుఁ జేసి
భాష్యమయ్యంగారి♦బహుసూక్ష్మన్యాయైక
వీక్షణంబున మహా ♦ దక్షుఁ జేసి
శ్రీకోడి రామమూ ♦ ర్తిని సద్భుతం బగు
బలముచే గౌరవ ♦ కలితుఁ జేసి

గీ. భక్తిరసమును గురిపించు ♦ భవ్యకృతులఁ
ద్యాగరాజును బరిపూర్ణ ♦ ధన్యుఁ జేసి
పొల్చునినుఁ గొల్చి సుఖములఁ♦బొందరాదె
సకలకల్యాణగుణధన్య ! ♦ సర్వమాన్య ! 96

సీ. సుగుణరత్నంబుల ♦ సుందరహారమై
కులదీపకుం డగు ♦ కొడుకు కొడుకు
నీతివర్తనమందు ♦ నిరతుఁడై నిరతంబు
సదుపదేశము సేయు ♦ సఖుఁడు సఖుఁడు
పతిని బ్రాణంబుగా ♦ భావించి సేవించి
భక్తితో మించెడి ♦ భార్య భార్య
ఆత్మకు సమముగా ♦ నతిథిని జూచుచుఁ
బరమమైత్రిని గూర్చు ♦ భర్త భర్త

గీ. సకలమును నీకు నర్పించి ♦ సంతతంబు
నీదునాజ్ఞలఁ దలఁదాల్చి ♦ నిష్కళంక
భూరితేజంబుతోఁ బొల్చు ♦ బుధుఁడు బుధుఁడు
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 97

సీ. పూనినసత్కార్య ♦ మును బూర్తిసేయఁగా
నపుడు గల్గెడునట్టి ♦ హర్ష మొకటి
మహనీయుఁ డొక్కఁడు ♦ మందిరమ్మును జేరి
నపుడు గల్గెడునట్టి ♦ హర్ష మొకటి
చాలకాలము మీఁద ♦ సఖునిఁ జూడఁగఁగల్గి
నపుడు గల్గెడునట్టి ♦ హర్ష మొకటి
కలుగక కలుగక ♦ కడకుఁ బుత్త్రుఁడు గల్గి
నపుడు గల్గెడునట్టి ♦ హర్ష మొకటి

గీ. చెప్ప శక్యంబు గాదని ♦ చెప్పుచుంద్రు
గాని నినుఁ గన్నసమయానఁ ♦ గలుగునట్టి
హర్షమున కెద్ది సాటి? స ♦ ర్వర్షినుత!
సకలకల్యాణగుణధన్య! ♦ సర్వమాన్య! 98

సీ. లోకబాంధవుఁ డని • లోక మెన్నఁగ దీన
లోకంబుఁ గాచును • శ్లోకుఁ డగుచు
మిత్త్రుఁ డీతం డని • మించుకూరిమితోడఁ
బుధులు మెచ్చెడుపుణ్య • పురుషుఁ డగుచు
శ్రీపీఠికాపురీ • సింహాసనం బను
పూర్వాద్రిఁ బొల్చు స • న్మూర్తి యగుచు
భవదీయభక్తిప్ర • భాభాసమానుఁ డై
రాజిల్లు శ్రీసూర్య • రావుప్రభువు

గీ. ఆయురారోగ్యపుత్త్రపౌ • త్త్రాభివృద్ధి
సకలసంపత్సమృద్ధియు • శాంతిఁ గల్గి
ప్రబలుఁ గావుత నీకృపా • పటిమచేత
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య! 99

సీ. దంపతు లన్యోన్య • ధర్మములఁ రక్షించి
యురుసుఖాబ్ధిని దేలు • చుండ్రుగాక
ప్రజలు రాజును పర•స్పరము ప్రేమించుచు
మితిలేనిశుభముల • మింద్రు గాక
మిత్రులు పరిశుద్ధ • మైత్రితో వర్తిల్లి
కలకాలమునుగీర్తిఁ • గాంతురుగాక
జనకులు సంతాన•మును బాడిఁ గాపాడి
కులపావనము చేసి • కొందురుగాక

గీ. అందఱును గూడి నిన్ను నా•నందమయుని
భక్తిఁ గొల్చుచు సంతోష•భరితు లగుచుఁ
బృథ్వినే స్వర్గభూమి గా • వింతురుగాక
సకలకల్యాణగుణధన్య! • సర్వమాన్య !100

13404